# సంసారం... సంసారం... ప్రేమకథ పురాణం...



ప్రసన్నకుమార సర్రాజు

"ఏరా బావగారైన శ్రీ ఆసామీ ఈమధ్య అన్యమనస్కంగా వుంటున్నారు. స్టార్ట్ ఇమీడి యెట్ లీ" —నీ చెల్లెలు

టెలిగ్రాం లాంటి కార్డు చూసుకుని బామ్మర్ది వెంటనే బయలుదేరాడు బావగారి వూరికి. అన్నని చూడగానే భోరుమనలేదుగానీ. కాళ్ళు కడుక్కుని కాఫీ తాగేదాకా గుడ్లనీరు కుక్కుకుని ముక్కు చీదుతూనే వుంది చెల్లెలు.

ఏ వ్యవహారమైనా. అదెంత సీరియస్సన్నా అవనీ. పరిష్కరించడానికి ఓ నిదానమూ. ఓ పద్ధతీ అవలంబించటం అలవాటు బామ్మర్దికి. అందుకనే ఏంవిటి విషయం అని అడక్కుండా కాఫీ తాగి. వేపచెట్టు కింద మంచం వేయించుకుని. అందులో కూలబడ్డాక. అప్పుడడిగాడు "బావేడీ" అని. అప్పటికే చిన్న ముక్కాలిపీట తెచ్చుకుని అన్న మంచం దగ్గర కూర్చున్న చెల్లెలు చెప్పింది :

"ఆయన అసలు భోజనానికి తప్పితే ఇంటి ముఖం సూత్తేనా? ఎప్పుడు సూసినా సిరాకే. ఏ పని ఎప్పుడు ఎందుకు సేస్తాడో అర్థం కాకుండా వుంది. ఇపరీతంగా పెవర్తిస్తున్నాడు" అంది ఏడుపు గొంతుతో.

బావగారొచ్చేలోపల కొంత విషయం తెల్సుకుంటే మంచిదనుకున్నాడు బామ్మర్ది. "నువ్వేం దిగులెట్టుకోకు. నే జూసుకుంటాలే అన్నీ. అసలామనిసిలో ఇపరీతం ఎలా అగుపడిందో ఏడవకుండా సెప్పు" అన్నాడు.

"సెప్పటానికేఁ వుంది? ఏం సెప్పమంటావు? మనింట్లో నాలుగు కఁరావులున్నాయా? అలాగే రెండు జతల ఎడ్లు కూడా వున్నాయా? ఆటినన్నింటినీ ఒకే పాకలో వుంచటానికి యీల్లేదని మన పాలేరు అప్పిగాణ్ణే కేకలేశాడు. ఏంటంటే ఆటిని సూత్తూ ఆవులు సెడిపోతయ్యంట. అక్కడికీ అవి "ఆంబోతులు కాదు గదండీ. మన ఎద్దులేగా" అని ఆడంటే గయ్యిమని లేచాడు. ఎద్దు మదిరితే ఆంబోతన్నాడు. మొన్న కోతలు కోసేవోళ్ళొత్తే. "ఆదోళ్ళొద్దు. మొగోళ్ళే పన్లోకి రావాలన్నాడు" అని అటూ ఇటూ చూసి రహస్యం చెప్తున్నట్లు కాస్త ఒంగి. "కోతలుకోసే ఆదోళ్ళు చీరలు వొర్లాదేసుకుని ఎలా కోస్తారు నువ్వే సెప్పు. ఆళ్ళు తొడలదాకా చీరలులాగి గోచీలుపెట్టి కోతలకి దిగితే ఇంక మొగోళ్ళేం పనిసేస్తారు? నా పొలవూఁ-ఁప్రెతిష్టా ఏం గావాలి" అని అరిసేవోడు. ఎలాగో కోతలయాయనిపించేసరికి చచ్చే చావొచ్చిందనుకో. ఆయన మనసులో ఏదో వుందిరా. అది బయటకు కక్కడు. లోపల యిముడ్చుకోలేడు. మద్దెలో యిదిగో ఇలా ఇంటిల్లిపాదినీ సంపుతూండారు" అంది చెల్లెలు.

బామ్మర్ది దీర్ఘంగా ఆలోచించాడు. చక్కని భార్య. పిల్లలు. యవసాయం. పాడి. పరిశ్రమ ఇన్నెట్టుకుని ఇంకా తీరని కోరికతో బాధపడటానికి కారణం ఏవఁయ్యుంటుంది?

"అన్నట్లు ఇంకో ఇసయం. ఇదివరకు ఆ మనిషికి తనమీద శ్రద్ధేమైనా వుండేదా? ఇప్పుడు—సూడు రోజుకి రెండుపూట్లా గడ్డం గియ్యాల్సిందే. వారానికోసారైనా క్రాపు చేయించాల్సిందే. పైగా ఆ మంగలి ఈరిగాడు ఎప్పుడొస్తాడా అని ఎదురుసూడ్డం.

## బుజ్జి కవిత

వోరోరి యెకిలి గుంటడ—!
మీకు కూడెట్టే మొక్కలికి
నానేరా ... య్యెంచక్కని కూడు—
అంటూ మీసంమెలేపింది పెంటకుప్ప!

—రంధి సోమరాజు

ఆడిసేతిలోని కత్తులూ కత్తెరలూ తనట్టుకుని మురిసిపోతూ ఆడితో కబుర్లు. కొన్నాళ్లుపోయాక ఆడిని గూరోచ్చెపెట్టి ఈయన...." మధ్యలో ఆపేసింది. అనకూడని మాటన్నట్లు చెంపలు చిన్నగా వాయించుకుంది.

బామ్మర్ది. చెల్లెలికి అభయం ఇచ్చేసి. అన్ని విషయాలూ సింహావలోకనం చేసుకుంటూ కూచ్చున్నాడు.

రాత్రి ఎనిమిదవుతూండగా వచ్చాడు ఆసామీ. అరుగుమీద కాళ్ళు కడుక్కని లోపలకెళ్ళబోతూంటె భార్య చెప్పింది అన్నయ్యొచ్చాడని. ఒకసారి మౌనంగా వేపచెట్టు కిందవున్న మంచంకేసి చూసి లోపలికి వెళ్ళిపోయాడు.

ఇదంతా ఓరకంటితో గమనిస్తూనే వున్నాడు బామ్మర్ది. బంధుత్వంకన్నా స్నేహం ఎక్కువ తామిద్దరి మధ్యా. అటువంటిది తాను ఇన్నాళ్ళ తర్వాత ఒచ్చాడని తెలిసీ ముభావంగా వున్నాడంటే ఏదో పెద్ద కారణమే వుండి వుండాలి బావగారి మనోవ్యధకి అనుకున్నాడు బామ్మర్ది. లోపలినించీ లీలగా మాటలు వినిపిస్తున్నయి.

"బావ ఎప్పుడొచ్చాడూ?" ఆసామి ప్రశ్న.

"సాయంగాలం. నీకోసం చూసీ చూసీ ఇప్పుడే నడుంవాల్చాడు" కాసేపు మౌనం.

"నువుగానీ టెలిగ్రాం రాయించి కబురెట్టావేంటే?"

"నాకాపాటి తెల్వదేంటి? అంత తెలివి తక్కువ దాన్లా కనపడుతున్నానా. నీ పరిస్థితి మాకు ఇంత గుండె బేజారయ్యేలా సీరియస్సుగా వుంటే తీరిగ్గా టెలిగ్రాం రాయించి పిలిపించావా అని అడుగుతున్నావా! లేదు. కార్డిచ్చే పిలిపించేను."

ఆసామీ చిరాగ్గా అన్నాడు. "ఇప్పుడు నాకేవైందని అంత హడావుడి? బావకి కార్డిచ్చి అర్జెంటుగా రమ్మని పిలవాల్సినంత సీరియస్సేవిటి?"

"మేవడిగేదీ అదే! నువ్వే సమాధానం సెప్పాల. పాపం అంత దూరంనుంచి నేనిచ్చిన కార్డు చూసుకుని అగ్గగ్గలాడుతూ వచ్చాడా? లోపలికొస్తూ అన్నయ్యని ఒక్కముక్కైనా పలకరించావా?"

భార్య మాటలకి చిన్నగా అన్నాడు "అలిసిపోయాడేమో. నిద్దరోతున్నాడనుకున్నాను" అని సావిట్లోకొచ్చి పాలేరుని కేకేసి కుర్చీ ఒకటి వేపచెట్టు కింద వెయ్యమన్నాడు.

బామ్మర్ది మంచంమీంచి కేకెట్టాడు. "కుర్చీ ఏయించే వుంచాను బావా! నీ అవసిస్టాలు గానిచ్చి రా!సల్లగాలేస్తా వుంది" అని.

ఆసామీ లోపలికెళ్ళి పది నిమిషాలు పోయాక వచ్చాడు.

బామ్మర్ది లేచి కుర్చీని కాస్త మంచం దగ్గిరసా జరిపి ఆసామీ కూర్చున్నాక తనూ కూర్చొన్నాడు. కాస్సేపు తర్వాత ఆసామే అడిగాడు.

"ఏవిటి బావా విశేషాలూ. పొలంపనుల్తో బిజీనా?" చిన్నగా నవ్వుతూ అడిగాడు.

"ఏం వుంటయ్ బావా విశేషాలు? మనకి పొలం పన్లు లేనిదెప్పుడు? అదీగాక నెమ్మదిగా అన్ని పన్లూ చూసుకోవటం పెద్దాడికప్పచెప్తున్నా. ఆడికి అక్షరం ముక్కంటే అసయ్యం. కొంతకాలం యవసాయంజేసి. రాజకీయాల్లోకి దిగి, నాయకుడైపోవాలంటాడు. సరే ఎవుడిపిచ్చి ఆడికానందం. ఆడికి నిండా పెద్దెనిమిదేళ్ళు లేవు. అప్పుడే తీడిమార్గం ఆడు ప్లానేసుకుంటున్నాడు" అన్నాడు బామ్మర్ది.

ఆసామీ చిన్నగా నవ్వాడు. "మీ వోడు బాగుపడతాడ్లే. గ్రామీణ ఆటల పోటీల్లో హైజంపులూ లాంగ్‌జంపులూచేసి ప్రైజులు కొట్టేవోడుగా! పార్టీల్లో గూడా అలాగే జేసి రాణిస్తాడులే" అన్నాడు.

బామ్మర్ది పెద్దగా నవ్వాడు. వాతావరణం కాస్త తేలికయింది. ఇంతలో భోజనానికి

చదువుకొనవె చెల్లీ అలా
(తలతిప్పి) తెలుసుకొనవె తల్లీ!



## ప్రశాంతత

చుక్కాని లేని నావలో ప్రయాణం
ఎంత హాయి!
ఆటు పోటుల లయలలో
ఎంత ఊరట!
గమ్యంలేని గమనంలో
ఎంత ప్రశాంతత....!
లంగ రెందుకు
విరామంలేని యాత్రకు?
తెరచా పెందుకు
నీవు చేరాల్సిన ఆవలిగట్టు
లేనప్పుడు?

అలలపై పయనించే
పిల్ల తెమ్మెరలు చాలవా
ఊరట కల్పించటానికి
రావా...?
పెను గాలులు....సుడిగాలులు....
నిను గమ్యానికి
చేర్చటానికి....
అనంతమైన అలల లయలలో
ప్రశాంతంగా నీ
మజిలీ ముగియటానికి....!

—మధుబాబు

పిలుపు రావటంతో ఇద్దరూ లేచారు. ఇంక ఆ రాత్రికి పెద్దగా ఏమీ మాట్లాడుకోలేదు. పెందరాడే నిద్ర కుపక్రమించారు.

మర్నాడు పొద్దున్న బామ్మర్దికి మెలకువ వచ్చేప్పటికి అరుగుమీద అప్పుడే ఆసామీకి గడ్డంగీసి సామానులు పొదిలో పెట్టుకుంటు న్నాడు ఈరిగాడు. చివరగా కత్తెర పెట్టు కుంటున్నప్పుడు ఆసామీ దాన్ని తీసుకుని ఆటూ ఇటూ తిప్పిచూసి దాన్లో వేళ్ళుదూర్చి ఛకచకమని చప్పుడుచేస్తూ కాస్సేపు చిన్న పిల్లాడిలా ఆనందించటం బామ్మర్ది చూడనే చూశాడు. ఇదంతా రోజూ మామూలే అన్నట్లు ఈరిగాడు మౌనంగా నిలుచుని కాస్సేపయాక బుజ్జగిస్తున్నట్లు మొహంపెట్టి కత్తెర తీసేసుకుని పొదిలో పెట్టుకుని వెళ్ళి పోవటం కూడా చూశాడు. తర్వాత కాస్సేపు అవ్యక్తానందంతో ఆసామీ అరుగుమీదే కూర్చుని, భార్య పిలుపుతో స్నానానికి లేవటం దుప్పటి కంత లోంచీ చూసి, ఏమీ ఎరగనట్లు లేచి మొహం కడుక్కొని, టిఫిన్ కాఫీలు కానిచ్చి బావగారిని తీసుకుని వూర్లోకి బయలుదేరాడు. దార్లో ఆసామీ కిళ్ళీకొట్టు దగ్గర ఆగి బామ్మర్ది బ్రాందు గోల్డుఫ్లేకు కింగ్సు తీసుకున్నాడు. తనకు మాత్రం సిజర్సు సిగరెట్టు పెట్టె తీసు కున్నాడు.

ఇదరూ పొలంగట్టు వేపు నడవసాగారు.

"సేత్రబోలు పొగాకు సేదెక్కినట్లుందే ఈ మధ్యన" అన్నాడు బామ్మర్ది ఇంకో సిగరెట్టు వెలిగించి. ఆసామీ స్వచ్ఛమైన చేత్రబోలు పొగాకుతో చుట్టిన చుట్టలు తప్ప సిగరెట్లు తాగడు.

ఆసామీ చిన్నగా నవ్వాడు.

కాస్సేపు మౌనంగా నడిచారు. పొలం గట్టుమీద కల్లు తీసే కోటిగాడు ఎదు రొచ్చాడు. వాడ్ని ఆపాడు బామ్మర్ది.

"అబ్బే ఇంత పెందరాళే ఎందుకు బావా. కాస్త పొద్దెక్కనీ" అన్నాడు ఆసామీ.

"అందుకు కాదులే" అని బామ్మర్ది ఓ అర్ధరూపాయిచ్చి వాడి దగ్గరున్న ఖాళీ కుండ ఒకటి కొని చేత్తో పట్టుకుని నడవ సాగాడు.

"ఫారీ సిగరెట్లు తాగేవోడివి ఏ గోల్డు ఫ్లేకో తాగక సిజర్స్ సిగరెట్టేవింటి?" అని ఒక్కక్షణం ఆగి. "ఆ పెట్టెమీద కత్తెర మార్కుంది. అందుకే కొన్నావుగదూ" అని అన్నాడోలేదో ఛళ్ళున శబ్దవయింది.

ఆసామీ కంగారుగా చూశాడు. బామ్మర్ది చేతిలో కుండ లేదు.

"బావా....కుండ...." అనబోయాడు.

"నేనే బద్దలుకొట్టాలే....ఇహ నాన్చటం ఎందుకని....చెప్పు బావా. ఏమిటిది? నీ మనసులో ఏదో వుంది అది నాతో కూడా చెప్పలేనటువంటి రహస్యమా? నీ కేవొచ్చినా ఆదుకోడానికి నేనున్నానని నీకు తెలీదూ?" అని బామ్మర్ది అడుగుతూంటె ఆసామీ బాధగా తలొంచుకున్నాడు.

కాస్సేపు మౌనంగా నడిచారు. ఆసామీ మాట్లాడేదాకా తాను కదిలించదల్చుకోలేదు. ఎప్పుడు అసలు విషయం చెపుతాడా అని ఆదుర్దాగానే వున్నా, పైకి గాంభీర్యంగానే వున్నాడు. అసలు చెల్లెలు కార్డు చూసుకుని మారు ఆలోచన లేకుండా వెంటనే పరు గెత్తుకొచ్చాడుగానీ, లేకపోతే వొచ్చేప్పుడు కాస్త మందు తెచ్చి వుంచే. ఓ క్వార్టరు లాగింపించాక నిజం బయటపడేది. ఈ ఊళ్ళో సీమమందు దొరికిచావదాయె సీమల మందు తప్ప.


ఆలోచనల్లోంచీ బయటపడేసరికి ఆసామీ, బామ్మర్ది కరెక్టుగా కల్లుపాక దగ్గిర ఆగి వున్నారు. వీళ్ళని చూడగానే కల్లుపాక యజమాని పరుగెత్తుకుంటూ వచ్చి చేతులు కట్టుకుని నిలబడ్డాడు.

బామ్మర్దివేపు చూశాడు ఆసామీ. "నన్ను క్షమించు బావా. నీ చెల్లెలు నీకు కార్డిచ్చి పిలిపించిందని అరిశానుగానీ, నిజానికి నేనే. కనీసం టెలిగ్రాంరాయించయినా నీకు కబు రెడదామనుకున్నాను. ఇహ నీదగ్గర దాచవల సిందేవుంది?" అని చేతులు వెనకాల పెట్టు కుని అంతవరకూ నడిచినవాడు, చేతులు ముందుకు చాపేసరికి చేతిలో ఓ పెద్దసైజు ముంత వుంది.

"ఇహ కల్లుకొచ్చి ముంత దాచటం నావల్లకాదు. రేయ్-రావుడూ ప్రెష్ది దీన్నిండాపోసి రెండు గళాసులు సుబ్బరంగా కడిగి పట్రా" అని వెనక్కి నడిచి కాస్త దూరంలో గడ్డివాముదగ్గిర నులకమంచం వేపు నడిచాడు.

బామ్మర్ది ఆశ్చర్యపోతూ ఆసామీని

కాన్వెంటు చీమలు



అనుసరించాడు. మంచంమీద కూర్చున్నాక బామ్మర్ది అడిగాడు-"బావా.... ఇంటినుంచీ నువ్వు ఖాళీచేతుల్తోనే వచ్చావుగదా. దార్లో నేనే ఓ కుండకొని బద్దలుకొట్టాను. తర్వాత కూడా చూశాను. నీ సేతులు ఖాళీగానే వున్నై. మరి ఈ ముంత ఎలా....?" సందేహంగా అడిగాడు.

ఆసామీ విరక్తిగా నవ్వాడు "ఎలా వాస్తేనేంలే బావా.. ముఖ్యమైన పాయింటేదో అది మాట్లాడితేనే ఎవురికీ విసుగు లేకుండా వుంటుంది. లేకపోతే అసలు విషయం వదిలేసి నేను ముంత ఎలాదాచానా అసలదెక్కడిదా అని ఇవరణలిస్తూ పోతే రాసేవోడికీ స్ట్రెయిను.సదివేవోళ్ళకీ సిరాకు. పబ్లిషర్లు పేజీలెక్కువై పోయాయని గొడవెడతారు.." అంటూండగా కల్లు వచ్చింది. ఇద్దరూ మౌనంగా తాగటం మొదలు పెట్టారు.

ముంత ఖాళీ అయాక ఆసామీ నోరు విప్పాడు :

"నాకు సెంసారం సెయ్యాలనుంది బావా."

బామ్మర్ది ఎగా దిగా చూశాడు-"మా సెల్లెల్ని గట్టుకుని నువ్వు సేస్తోందేంటి? సంసారం గాదా?" అన్నాడు కించిత్ ఆశ్చర్యంతో. ఏవైనా కలతలొచ్చాయేమో! అటువంటిదేమైనా వుంటే చెల్లి చెప్పేదేనే.

ఆసామీ కొంచెం విసుక్కున్నాడు. "సంసారం గాదు బావా. సెంసారం సెంసారం. అంటే సెన్సారింగన్నమాట. సొగ్గా కత్తిరట్టుకుని. ఎడంసేత్తో దువ్వెన పట్టుకుని."

"దువ్వెనా!!"

ఆసామీ సిగ్గుపడ్డాడు "ఛఛ.... దువ్వెన కాదు బావా. ఎడంసేత్తో ఫిలుమ్ పట్టుకుని ముక్కలుముక్కలుగా కత్తిరించాలని...."

బామ్మర్దికి జ్ఞానోదయమయింది. ఆసామీ సెన్సారు బోర్డు మెంబరవాలని కలలుగంటున్నాడు.

"ఎలా బావా! సేతిలో కత్తెరున్న ప్రతీవోడూ సెన్సారు మెంబరవాలంటే కుదురుద్దా బావా: దానికి కొన్ని అర్హత లుండాలి...."

ఆసామీ పౌరుషంగా చూశాడు. "నాకూ వున్నైలే బావా. నేనీమధ్య నిప్పులా తయారయాను తెలుసా? సెప్పకూడదుగానీ మీ సెల్లి మొకంచూసి నాలుగునెల్లయింది.."

"అబ్బ.... అదికాదు బావా.... సెన్సారు బోర్డు మెంబరంటే అది నీలాంటి పెద్ద మనుషులకి లాయికీ కాదుబావా.ఆళ్ళకి తెల్సినన్ని బూతులు నీకు దెలుసా? ముక్కుకు సూటిగా పోయేవోడిని ప్రతీదాన్లోనూ ఇవరీ తార్థాలు తీయటం. డబుల్ మీనింగుతో మాట్లాడటం నీకు తెల్సా? గట్టిగా కోపం వస్తే ఎదవనాకొడకా అని కూడా తిట్టటం రానివోడివి ఏ మాటలో ఏ బూతుందో ఒళ్ళంతా సెవులు సేసుకుని ఇనటం నీకు సేతనవుద్దా? అసలిన్నింటికన్నా ముఖ్యం ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్ కాస్టింగ్‌వోళ్ళ రికమెండ్ సేయాల...."అన్నాడు బామ్మర్ది.

"ఆళ్ళెవరూ ?"

"ఆళ్ళ...." చెప్పబోయాడు బామ్మర్ది.

"నాకు తెల్సులే....అన్ని విషయాలగురించీ ఇన్వర్మేషన్‌లాగే వోళ్ళేగా? కనుక్కోమను బావా. నా కాస్టింగేవిటో నేనేవిటో ఇన్పర్మేషన్ లాగమను. నేను అలాంటిలాంటాడ్ని గాదని ఆళ్ళకి తెలియక పోదులే."

మాటమధ్యలోనే అందుకున్నాడు బామ్మర్ది. "ఆళ్ళ మినిష్ట్రీవోళ్ళలే బావా... ఊ....సరేకానీ....నే సూత్తాలే అన్నీ" అని అభయమిచ్చాడు.ఆసామీ ఆనందించాడు.

మర్నాడు బామ్మర్ది, చెల్లెలికి ధైర్యం చెప్పి, తాను రాజధానికి ప్రయాణమై పోయాడు. వెళ్ళేటప్పుడు ఆసామీ ముందు రకరకాల బూతు పుస్తకాలు పడేసి వాటిల్లో బూతుల్ని స్టడీ చెయ్యమని ఒకవేళ ఇంటర్వ్యూలాంటిది జరిగితే అవసరమొస్తాయని చెప్పి మరీ వెళ్ళాడు.

రాజధానిలో తనకి తెలిసిన ఎమ్మెల్యేలను మినిస్టర్లను పట్టుకుని ఎలాగో ఆసామీని సెన్సారు బోర్డులో మెంబరుగా నామినేట్ చేయించాడు. అదీగాక."భూమత్స్యగుండ్ర" అనే అవార్డు పిక్చర్ ఇదివరలో తీసిన నిర్మాతగా ఆసామీకి గుర్తింపు వుండడంవల్ల అట్టే కష్టపడకండానే పని జరిగిపోయింది. ఆసామీ ఈ వార్త విని ఆనందంతో బామ్మర్దిని కావలించుకుని. మద్రాసు ప్రయాణమయ్యాడు.

మద్రాసులో రైలు దిగగానే ముందర మూర్‌మార్కెట్టుకెళ్ళి ఒక చక్కని తళతళలాడే కత్తెర కొన్నాడు ఆసామీ. ఆళ్ళే యిస్తారులే బావా అన్నా ఏనిపించుకోలా. 'ఎవుళ్ళకత్తెర ఆళ్ళుంచుకుంటేనే మర్యాద. అదీగాక ఎవుళ్ళ కత్తెరతోనో మనవెందుకు కత్తిరిస్తాం?' అని భద్రంగా జేబులో పెట్టుకున్నాడు ఆసామీ. వీళ్ళ హడావుడి. కత్తెరల పదునుచూడ్డం అదీ దూరంనుంచీ గమనిస్తున్న పోలీసునుచూసి ఒక వెకవ నవ్వు నవ్వి. త్వరగా టాక్సీ పిలిచి ఇద్దరూ అందులో కూర్చుని అది కదిలాక హమ్మయ్య అనుకున్నాడు బామ్మర్ది.

వీళ్ళకోసం ఒక ఇల్లు చూసిపెట్టాడు సెన్సారుబోర్డు సభ్యుడు ఒకాయన. వీళ్ళకి ఇల్లు అంతా చూపించి. మళ్ళీ రేపొద్దున ఒస్తానని చెప్పి వెళ్ళిపోయాడు. పోతూ పోతూ చేతిలోవున్న ఒక బోర్డుని బైట గేటుకికొట్టి వెళ్ళబోతుంటే ఇద్దరూ బైటకొచ్చిచూశారు. "బివేరాఫ్ సెన్సార్‌బోర్డు మెంబర్" అని వుంది. ఆసామీ ఆయన్ని పిలిచి సెన్సారు బోర్డుఅంటే ఇదేనా అని అడిగాడు.

ఆయన నవ్వి. "కాదు. ఈ చుట్టు ప్రక్కల కొన్ని కొంపలు మంచివికావు. ఇది సెన్సారులుండే కొంప అని అందరికీ తెలియడానికి ఆ బోర్డు కొట్టాను. లేకపోతే మీకు చికాకు లెహువొచ్చు" అని సెలవు తీసుకుని వెళ్ళిపోయాడు.

మర్నాడు పొద్దున వచ్చాడాయన. ఆయన్ను ఆహ్వానించి కాఫీ ఇచ్చారు.

"ఫ్యామిలీని తీసుకురాలేదా" అని అడిగాడు సెం.బో.స. ఆసామీ సిగ్గుపడ్డాడు. "ఇటువంటి బాధ్యతాయుతమైన పని ఒప్పుకున్నప్పుడు ఎంతో పవిత్రంగా వుండాలి. అదీగాక పని వొత్తిడినిబట్టి అటూ యిటూ

శ్రీకాళిరాముడు



ఎడ్జస్టుమెంటు సేసుకుంటాలేండి" అన్నాడు. బామ్మర్ది మాత్రం ఓ వారంరోజులుండి పోతానన్నాడు.

"సెంసారుబోర్డు అధ్యక్షుల్ని కలిశారా?" అని అడిగాడాయన. లేదన్నారు. "రండి ఆయన్ను పరిచయం చేస్తా"నని బయల్దేర దీశాడు.

సెన్సారుబోర్డు అధ్యక్షులు వీళ్ళనిచూసి మళయాళంలో నవ్వాడు కన్నడంలో 'హలో' అన్నాడు. తమిళంలో 'సౌగ్యమా?' అన్నాడు. ఆయనకి తెలుగు తప్పితే అన్ని భాషలూ వచ్చుట. అయితే తెలుగూ భాషంటే పడి చస్తానని అన్నాడు. ఎలాగో సౌంజ్ఞలతో, చిరునవ్వులతో, థాంక్స్‌లతో ఆయనతో సమావేశం అయిందనిపించి లేచాడు ఆసామీ. మధ్యాహ్నం రెండింటికి ఒక తెలుగూ పిక్చర్ చూడాలని, సంసిద్ధంగా వుండమని హెచ్చరించాడాయన. ముగ్గురూ దగ్గిరలోవున్న హోటలికెళ్ళి భోజనాలు కానిచ్చారు.

సెం.బో.స. చెప్పాడు. అధ్యక్షులవారు చాలా కరెక్టు మనిషట. "ఆయనకి తెలుగు బొత్తిగా రాదా" అని అడిగాడు ఆసామీ. ఏవో కొన్ని బూతులు తప్ప పెద్దగా రాదన్నాడు సెం.బో.స. ఒకసారి 'లాడ్జింగు గదిలో లావణ్య' అనే సినిమా సెన్సారుకి వచ్చిందట లాడ్జింగుల్లోనూ, సానికొంపల్లోనూ దౌష్ట్యానికి బలైపోతున్న స్త్రీ జాతిని చూసి, అక్కడి అనుభవాలు చూసి కదిలిపోయాడట అధ్యక్షులవారు నిజంగా అలా జరుగుతుందా అని అనుమానంవేసి పది రాత్రులు పది పగళ్ళు సొంతఖర్చుతో లాడ్జింగుల చుట్టూ తిరిగాడట. తర్వాత పది రోజులకు నిజమే అని తృప్తిపడి, నిర్మాతకు ఇచ్చే సర్టిఫికేట్‌ను తనున్న హాస్పిటల్‌కే తెప్పించుకుని సంతకంపెట్టి పాస్ చేశాడట. అయితే ఆ తర్వాత మాత్రం అలా ఏవైనా అనుమానాలొస్తే తీర్చుకోవడానికి సానికొంపలకి వెళ్ళినప్పుడు 'అక్కడ' ISI మార్కు ముద్ర వుంటేనేగానీ వెళ్ళకూడదని గట్టిగా నిర్ణయించుకున్నాడట.

బామ్మర్దికి కూడా పర్మిషన్ తీసుకుని థియేటర్‌లోకి వెళ్ళారు. ఒక్కొక్కరే సెన్సారు సభ్యులువచ్చి కూర్చుంటున్నారు. ఆసామీ ఉత్సాహంగా వున్నాడు ఆసామీని అధ్యక్షులవారు తనప్రక్కనే కూర్చోబెట్టుకున్నారు కొత్తగదా అని. ప్రొజెక్టర్ ఆన్ అయింది. సినిమా పడుతోంది.

హీరో పాట పాడుతూ పొలం దున్నుతున్నాడు ఆసామీ దీక్షగా చూస్తున్నాడు. కాడికి కట్టిన ఎడ్లు మాంచి హుషారుగా నటిస్తున్నాయ్. హీరోకంటే మేమేం తీసిపోం అన్నట్లు స్టెప్పులుకూడా వేస్తున్నాయ్. అందరూ సినిమాచూస్తూ ఏవేవో నోట్ చేసుకుంటున్నారు.

అధ్యక్షులవారికి ఏదో అనుమానం వచ్చింది. ఆసామీవైపు ఒంగి, "మీకు పల్లెటూళ్ళలో బాగా అనుభవం వుందనుకుంటాను?" అన్నాడు కొంకిణీలో. ఆసామీకి అర్థంకాక సెం.బో.స. వైపు చూశాడు. ప్రశ్న తెలుసుకుని "హై. హై" అన్నాడు హిందీలో.

అప్పుడు చెప్పాడు అధ్యక్షుడు. "సరిగా చూడండి. ఆ రెండు ఎద్దుల్లో ఒకటి ఆడది లాగా వుంది కదూ?" అని. విషయం తెల్సిన ఆసామీ తెల్లబోయాడు. అధ్యక్షుడు ఫిల్మ ఆపుచేయించి, నిర్మాతని పిలిచి, "ఏమండీ, ఎడ్లపేరు ఏమిటన్నారు" అడిగాడు

"సీతారాములు సార్" అన్నాడు నిర్మాత వినయంగా.

వెంటనే విజయగర్వంతో చూశాడు అధ్యక్షుడు. "చూడండీ మొగఎద్దుతో పొలం దున్నిస్తే ఫరవాలేదు. కానీ ఆడఎద్దుతోకూడా అంత సమానంగానూ పొలం దున్నించటం చూస్తూంటె యిదేదో వెట్టి చాకిరీలాగా కనపడుతోంది. దీనికి మీ సంజాయిషీతో రేపు ఆఫీసుకురండి" అని నిర్మాత నెత్తీనోరూ కొట్టుకుంటూండగా చరచరా వెళ్ళిపోయాడు.

ఆసామీ, బామ్మర్ది మొహ మొహాలు చూసుకున్నారు. ఒక సెం.బో.స. అన్నాడు వీళ్ళతో. "మన అధ్యక్షులవారికి యిటువంటి విషయాలలో పెద్దఅనుభవం లేదండీ. మీరేం అనుకోకండి. ఇళ్ళలో పాలుపితికితే ఆవు, అదే పొలాల్లో పనిచేస్తే ఎద్దు అని ఆయనకి తెలీదు. లేకపోతే రెండూ ఆడ ఎడ్లనే పట్టుకుని ఒకటి మొగది అంటాడా...."


ఆసామీకి నీరసం వచ్చింది. ఆ రోజుకి సెలవు తీసుకుని ఇంటికి వెళ్ళిపోయారిద్దరూ.

రెండు రోజులు పోయాక ఆంగ్లో–జర్మన్ సంయుక్త నిర్మాణసంస్థ నిర్మించిన మహాభారతం సెన్సారుకి వచ్చింది. అది పూర్తిగా రష్యన్ భాషలో తీశారు. దేశదేశాల నటీనటుల్ని పెట్టారు. అది భారతీయ భాషల్లోకి కూడా అనువదింపబడి సెన్సారుకి వచ్చింది. పిక్చరంతా చూశాక, సెన్సారు సభ్యులంతా విడివిడిగానూ కలిసికట్టుగానూ చర్చించుకున్నారు.

భారతదేశం తప్ప మిగతా దేశాలన్నీ కలిసి పాలుపంచుకుని కళాత్మకంగా తీసే ప్రయత్నం ముచ్చటగొల్పినా మరీ కొన్ని సన్నివేశాలయితే అసలు అర్థాన్నే మార్చివేసి నట్లున్నాయ్.

ద్రౌపదీ వస్త్రాపహరణం సీనులో

ఈ సంఘంలో
అడుగడుగునా ఎదురయ్యే
ఈర్ష్య, స్వార్థం, మోసం
ఎదుర్కొనాలంటే
ప్రతిమనిషి జీవితంలోనూ
ప్రేమదీపిక
ఎంతో అవసరం!
యద్దనపూడి
సులోచనారాణి
తాజా నవలా సుమం
ప్రేమదీపిక
వెల రూ. 15/-లే
సంక్రాంతికి
విడుదల
పోస్టులో
కావాలనుకున్నవారు
రూ. 5/-లు ఎమ్.వో. చేస్తే
మిగతా రూ. 10/-లకి
వి.పి. పెట్టి సంక్రాంతికి
అందేలాగా
పంపిస్తాము
ఆంధ్రప్రదేశ్
బుక్ డిస్ట్రిబ్యూటర్స్
3237 రాష్ట్రపతి రోడ్
సికింద్రాబాద్. 500 003



పొదలమాటున లేడుగదమ్మ చెప్పరే

దుశ్శాసనుడు చీరలు లాగటం. ద్రౌపది కృష్ణుణ్ణి ప్రార్థించుటా. కృష్ణుడి చేతినుంచి అసంఖ్యాకంగా చీరలు రావటం అంతా బాగానే వుందిగానీ. ఈ సీన్లు కాస్త ముందు వెనుకలైనట్లున్నయ్.

దుశ్శాసనుడు ఇంకా చీరలు ఒలవటం మొదలెట్టకుండానే కృష్ణుడు చీరలు పంపటం మొదలెట్టడంతో (మిషన్లు. కంప్యూటర్ల సాయంతో ఆ షాటు తీశారట) కృష్ణుడి ప్రమేయం లేకుండానే చీరలు వేగంగావచ్చి తనని చుట్టుకుపోయి ఉక్కిరి బిక్కిరి చేస్తూంటె ద్రౌపది ఆ ధాటికి హడలిపోయి. అప్పుడే చీరలు లాగటానికి వచ్చి నిల్చున్న దుశ్శాసనుడికేసి తిరిగి దణ్ణంపెడుతూ ప్రార్థించటం. వెంటనే హడావుడిగా దుశ్శాసనుడు ద్రౌపదిని రక్షించే ప్రయత్నంలో శక్తి వంచన లేకుండా చీరలు లాగుట కనిపించింది.

ఔట్‌డోర్‌కి ఓ డైరెక్టరు. ఇన్‌డోర్‌కి ఓ డైరెక్టరూ. యాక్షన్‌కో డైరెక్టరూ ఇలా బోల్డుమంది డైరెక్టర్లకి వాళ్ళ వాళ్ళ భాషల్లో వచ్చుచెప్పే ఓపికలేక బొంబాయి సెన్సారు వాళ్ళు కిమ్మనలేదు. ఎంతైనా ఫారినోళ్ళు గదా తీసింది. దాన్ని తప్పు పట్టడమే ? చివరికి ధర్మరాజు వెంట పైలోకాలకి ఫాలో అయిన కుక్క కూడా ఫారిన్‌దేనట.

అక్కడికీ తన వేలు పెట్టకుండా పాస్ చేయడం అదేం గౌరవం అని ఆలోచించి అధ్యక్షులవారు అన్నారు. "మీరు ఫారిన్ వాళ్ళు గదా! మాలా భావదాస్యంగా తీయరు గదా! మరి ద్రౌపదికి అయిదుగురు భర్తలెందుకు. ఇద్దరో ముగ్గురో పెడితేసరిపోదా?" అని అడిగారు కుతూహలంగా.

పాండవుల యాక్షన్ డైరెక్టరు గంభీరంగా నవ్వాడు ఐరిష్‌లో. నే పెట్టిన ద్రౌపదికి ఐదే భర్తలని మంకుపట్టు పట్టేవాణ్ణి కాదు. కానీ సూదంత ఒప్పుకుంటే దబ్బనం అంత పాకుతారు మీ ఇండియన్లు. మా కౌరవ యూనిట్ డైరెక్టర్‌గార్ని పిలుస్తానుండండి" అని కబురు చేస్తే వచ్చాడాయన.

"కౌరవులెంతమంది?" అడిగాడు పాండవ యూనిట్ డైరెక్టర్.

"అరవై ఎనిమిది?" కౌరవ యూనిట్ డైరెక్టర్ ముఖం మటమట లాడించుకుంటూ చెప్పాడు చేతిలోని మినరల్ వాటర్ ఒక గుక్క వేసి.

"చూశారా బొంబాయిలో సెన్సారింగయినప్పుడు యిలా కౌరవులు వందమందిని చూపించటం మీ కంట్రీ ఫామిలీ ప్లానింగు దృష్ట్యా అపరాధమట. చివరికి నలుగురు ఎంపీలు. ఇద్దరు మినిష్టర్లూ జోక్యం జేసుకుంటే ఆ సంఖ్య కనీసం 68 దగ్గర ఆగింది. లేకపోతే పాండవు లంతమందికూడా మిగిలే వాళ్ళుకాదు కౌరవులు" అని నిట్టూర్చాడు.

"అసలు పాండవులు ఐదుగురినీ వొద్దంటే ఏంచేసేవారు?" అని అడిగాడు ఒక కొంటె సెం. బో. స.

అప్పుడే వచ్చిన "కురుక్షేత్రం" యాక్షన్ డైరెక్టర్ జవాబు చెప్పాడు:

"ఏముంది? ద్రౌపదిని బాల్య వితంతువుగా చూపించే వాళ్ళం. యుద్ధం వుండేది కాదు. పీడా వదిలేది" అన్నాడు.

ఫారిన్ వాళ్ళు హాట్‌హాట్‌గా వున్నారని గమనించి ఎక్కువగా కష్టపెట్టకుండా వాళ్ళకి సర్టిఫికెట్ ఇచ్చేశారు.

ఆ రాత్రి భోంచేసి విశ్రాంతిగా కూర్చున్నారు బావాబామ్మర్దులు "నేను రేపు వూరెళ్ళిపోతాను బావా" అన్నాడు బామ్మర్ది. ఆసామీ మాట్లాడలేదు.

జేబులోని సిజర్సు సిగరెట్ ప్యాకెట్ తీసి అవతలకి విసిరేశాడు. ఆ చేత్తోనే దిండు కింద పొగాకుకట్ట తీసి తీరిగ్గా చుట్టచుట్టడం ప్రారంభించాడు. కాస్సేపు మౌనంగా వున్నాక. చుట్ట వెలిగించి అన్నాడు "నేనూ ఒచ్చేస్తా పద."

బామ్మర్ది ఆశ్చర్యపోయి "అదేవిఁటి! అప్పుడే సరదా తీరిపోయిందా! ఇంకా కొన్ని అనుభవాలు...." అన్నాడు.

"అనుభవాలన్నీ అనుభవించాలంటే టైమూ, ప్లేసూ ఎక్కడ సరిపోద్ది బావా; మచ్చుకు రెండు అనుభవాలుసాల్లే. సినిమా అంతా సూడాలా ఒక్క ఫిలిం ముక్క పట్టుకుంటేసాలదూ! రాసేవోడు ఇలా రాసుకుంటూపోతే ఎన్నైనా రాయొచ్చు. ఇహ సాల్లే అనిపిస్తోంది. రేపే మన ప్రయాణం" అని చుట్ట ఆర్పి నిద్ర కుపక్రమించాడు ఆసామీ.

* * *

[ఒక మనవి : ఎద్దుకూ. ఆవుకూ తేడా తెలియనంత దారుణంగా సెన్సారుని చిత్రీకరించడం అపసవ్యంగా వుందని భావించే వారితో నేనూ ఏకీభవిస్తాను. సెన్సారు వర్గంలోనూ మేధావులున్నారు. ఒకప్పుడు నిర్మాతకూ సెన్సారు బోర్డుకీ మాత్రమే పరిమితమైన సంబంధాలు ఇప్పుడు సామాన్య ప్రజలకు కూడా తెలిసిపోయేంతగా రచ్చకీడవబడి హాస్యాస్పదంగా తయారవుతున్నాయంటే దానికి కారణం ఆ మేధావులే చెప్పాలి. "మాకుండే కష్టాలు మాకున్నై. అవి అందరికీ చెప్పుకోవాల్సిన అవసరం లేదు" అనొచ్చు. అందుకే ఈ కథలోని కొన్ని అతిశయోక్తులను తేలిగ్గా తీసుకుంటారని ఆశిస్తున్నాను. ఇది వ్యక్తిగతంగా ఎవరినీ ఉద్దేశించి రాసింది కాదు. కేవలం సరదాకి మాత్రమే.]

—ప్రసన్న

**యంత్రాంగం**

గంట్టానికి సరైన
దాణాలేదు
బండి సాఫీగా
సాగటంలేదు
యజమానిమాత్రం
కొరడా ఝుళిపిస్తున్నాడు!
—జోరాశర్మ